క్లుప్తంగా

పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం

బీబీపేట: మండల కేంద్రంలోని టీఎస్ఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం శుక్రవారం వరంగల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంచ రాజేశ్వర్, హిమబిందు దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ చెక్కును పాఠశాల పునర్నిర్మాణ దాత, పారిశ్రామిక వేత్త సుభాష్‌రెడ్డికి అందజేశారు. కార్పొరేట్ స్థాయిలో ఉన్న పాఠశాలకు తమ వంతు కూడా సేవ చేయాలనే సంకల్పంతో అందజేశానని, విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని రాజేశ్వర్ అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీంద్రా రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వంట షెడ్డు ప్రారంభం

మాచారెడ్డి : పాల్వంచ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రూ.లక్ష వ్యయంతో కేసిరెడ్డి గురువేందర్‌రెడ్డి కేసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట షెడ్డును నిర్మించారు. శుక్రవారం ఆ షెడ్డును ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయగారి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

శ్రీ సిద్ధరామేశ్వరనగర్ గ్రామ వీడీసీ కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు: మండలంలోని శ్రీసిద్ధరామేశ్వరనగర్ గ్రామాభివృద్ధి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా దండు అరుణ్, ఉపాధ్యక్షుడిగా బియ్యం గొల్ల రాజు,ప్రధానకార్యదర్శిగా బత్తుల సతీష్, సహాయకార్యదర్శిగా బోనాల హరీంద్ర, కోశాధికారిగా ఎలుగు నరేష్‌లు ఎన్నికయ్యారు.

జాగృతి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌గౌడ్

లింగంపేట(ఎల్లారెడ్డి): కామారెడ్డి జిల్లా జాగృతి జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన ఎదురుగట్ల సంపత్‌గౌడ్ నియామకం అయ్యారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో సంపత్‌గౌడ్‌కు జిల్లా అధ్యక్షుడిగా నియామకపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. సంపత్‌గౌడ్ ఇప్పటికే తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. అదనంగా జిల్లా బాధ్యతలు అప్పగించారు.జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు కవితకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా నార్ల రాఘవేందర్

బాన్సువాడ : బాన్సువాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నార్ల రాఘవేందర్‌గుప్తాను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నార్ల రాఘవేందర్, గౌరవ అధ్యక్షుడి గా నాగులగామ శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా గుడుగుట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా రుద్రాంగి గంగాధర్,కోశాధికారిగా గంప నరేష్‌గుప్తలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రాఘవేందర్ గుప్తా మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్యులకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు.

స్వచ్ఛందంగా రోడ్డు బాగు చేయించిన చైర్మన్

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని సురాయిపల్లి జీపీ పరిధిలోని తుల్జానాయక్ తండా రోడ్డు నడవడానికి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి గుంతలు ఏర్పడి బురదమయమైంది. ఈ విషయాన్ని తండా వాసులు సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన స్పందించి వెంటనే 10 ట్రాక్టర్లు ఏర్పాటు చేసి కిలో మీటర్నర వరకు మొరం వేయించి చదును చేయించారు. తండా వాసులు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


డీపీవోలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ రాజేశ్ చంద్ర


బాన్సువాడలో .. సబ్ కలెక్టర్ కిరణ్మయి


నిజాంసాగర్‌లో.. తహసీల్దార్ భిక్షపతి


కామారెడ్డి క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


జుక్కల్‌లో క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు


బాన్సువాడలో తన నివాసంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం


ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ... ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


గాంధారిలో.. తహసీల్దార్ రేణుకా చౌహాన్


తాడ్వాయిలో.. తహసీల్దార్ శ్వేత

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ఆయా పార్టీ అధ్యక్షులు, కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

–సాక్షి, నెట్‌వర్క్


కలెక్టరేట్‌లో జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్


బిచ్కుందలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే


రాజంపేటలో.. తహసీల్దార్ జానకి


లింగంపేట మండల విద్యా వనరుల కేంద్రంలో.. ఎంఈవో షౌకత్‌అలీ


పిట్లంలో ..


సదాశివనగర్‌లో ఐకేపీ కార్యాలయం ఎదుట


మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో జెండావిష్కరిస్తున్న ఎస్సై అనిల్



నాగిరెడ్డిపేట తహసీల్ కార్యాలయంలో..


దోమకొండ తహసీల్దార్ కార్యాలయంలో..


మద్నూర్ తహసీల్ కార్యాలయంలో.. తహసీల్దార్ ముజీబ్


కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద..


కామారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో... జడ్జి సీహెచ్‌వీఆర్ఆర్ వరప్రసాద్


బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద.. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు


జిల్లా కేంద్రంలో తన నివాసం వద్ద జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్


సీపీఎం కామారెడ్డి జిల్లా కార్యాలయంలో.. జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్


జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు


భిక్కనూరు సౌత్‌క్యాంపస్‌లో..


ఎల్లారెడ్డిలో భరతమాత వేషధారణలో ..


కామారెడ్డి పట్టణంలోని జైన సంఘం వద్ద.. పాల్గొన్న జైనగురువులు


ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో.. ఆర్డీవో పార్థసింహారెడ్డి


బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


రామారెడ్డి బాలికల పాఠశాలలో శక్తి సాధన ప్రదర్శన


బాన్సువాడలో సుభాష్ చంద్రబోస్ వేషధారణలో..


కామారెడ్డిలో మువ్వన్నెల వస్త్రధారణలో చిన్నారి


పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌లో..ఎస్సై అరుణ్


బీబీపేట ఎంపీడీవో కార్యాలయంలో..


కామారెడ్డిలో మాజీ సైనికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, తదితరులు


మద్నూర్‌లో మహాత్ముల వేషధారణలో విద్యార్థులు

విద్యార్థులకు నగదు బహుమతులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగదు బహుమతులు, ప్రశంసపత్రాలు, మెమోంటోలు బహూకరించినట్లు హెచ్ఎం శేషయ్య తెలిపారు. గ్రామానికి చెందిన వెంకన్నగారి శ్రీనివాస్‌రెడ్డి పాఠశాల పేరుపై లక్ష రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం 10వ తరగతిలో ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతులు శ్రీనివాస్‌రెడ్డి అందజేస్తున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఆసియామోహిద్ సదరు విద్యార్థులకు రూ. 7500 అందజేశారు ఈకార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, అమ్మబడి అధ్యక్షురాలు రాని, అంజయ్య, ప్రశాంత్, బాబు, రాములు, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని ఉత్తునూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులను సన్మానించారు. సన్మానంతో పాటు విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. విజయ డైరీ చైర్మన్ దొడ్లె రవి, వీడీసీ చైర్మన్ గుడ్ల శ్రీకాంత్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి): స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజు శాలువాతో సన్మానించి నగదు బహుమతి అందజేశారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చెందిన షెడ్యూల్ కులాల పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. దోమకొండ కెనరా బ్యాంకు సహకారంతో ప్రతి తరగతి నుంచి ఒకరిని ఎంపిక చేసి 6 గురికి ఆర్థిక సహాయం అందజేశామన్నారు హెచ్ఎం శరత్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.


శెట్పల్లిసంగారెడ్డిలో విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందిస్తున్న హెచ్ఎం శేషయ్య

పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు

సదాశివనగర్ : మండలంలోని కల్వరాల్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు, దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి చేస్తున్నారు. గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో వేదిక నిర్మాణం కోసం గుర్రపు గంగయ్య, మాజీ వైస్ ఎంపీపీ రూపెందర్ రెడ్డి రూ.లక్ష విలువ చేసే మొరం వేయించినట్లు తెలిపారు. అలాగే జూకంటి రవీందర్ రెడ్డి రూ.20వేల విలువ చేసే టీవీ పాశవు భూంరెడ్డి ఆంప్లీఫయిర్, టీషర్ట్‌లను బహూకరించారు. అలాగే జిల్లా స్థాయిలో భావికను సన్మానించడం గ్రామానికే గర్వకారణమన్నారు. దాతలకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం


సదాశివనగర్‌లో సీఎం, ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): సహకార సంఘాల పదవీకాలాన్ని మరో ఆరు నెలల పొడిగించినందుకు శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం ఎదుట సీఎం చిత్ర పటానికి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు లింగాగౌడ్, విండో చైర్మన్ కమలాకర్ రావు, ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు శ్యామ్ బాబు, విండో సీఈవో విఘ్నేశ్ గౌడ్, విండో డైరెక్టర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

మద్నూర్(జుక్కల్): సహకార సంఘం పాలకవర్గాల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మద్నూర్ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ పటేల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఆయన మాట్లాడారు. రైతులకు మరిన్ని సేవలందిస్తామన్నారు. సభ్యులు రాజు, శివాజీ, కార్యదర్శి బాబురావ్ ఉన్నారు.

సంక్షిప్తం

మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి భూమి పూజ



బిచ్కుంద (జుక్కల్) : మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం అభివృద్ధి పనులకు శుక్రవారం అధ్యక్షుడు పుల్లెన్ విఠల్ భూమి పూజ చేశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ రూ. 5 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. శుక్రవారం నారాయణ్‌ఖేడ్‌లో ఎంపీ కలిసి వినతి పత్రం అందించామన్నారు. ఎంపీ చేతుల మీదుగా సంఘంలో ఇతర అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించనున్నామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సంఘం నాయకులు సోపాన్, దర్పల్ పరమేష్, గడ్డం అరవింద్, హాజీ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు ఎగరని జెండా

మద్నూర్(జుక్కల్): మద్నూర్ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేయలేదు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహ్ముద్‌ను వివరణ కోరగా తాను ఇక్కడికి నూతనంగా వచ్చానని కార్యాలయం పక్కనే ఉన్న పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయంలో జెండా ఎగురవేశామన్నారు. కాగా, గతేడాది ఆగస్టు 15న ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.

జెండా ఆవిష్కరణకు సైతం రాని ప్రత్యేకాధికారులు..!

బాన్సువాడ రూరల్: గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మండల అధికారులను గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమించింది. శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మండలంలో 25 జీపీలు ఉండగా కేవలం నాలుగైదు గ్రామాల్లో మినహా అధికారులు ఎక్కడా హాజరు కాలేదు.

సంతోషిమాత ఆలయానికి దీపం చెమ్మల బహూకరణ

భిక్కనూరు: మండల కేంద్రంలోని శ్రీసంతోషిమాత ఆలయానికి భిక్కనూరుకు చెందిన బూర్ల గుండయ్య–రాజేశ్వరీ దంపతులు ఇత్తడి దీపం చెమ్మలను శుక్రవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురాం రాజమౌళి, ప్రధానకార్యదర్శి చల్ల లక్ష్మణ్, కోశాధికారి వెంకటేశం, ప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధారిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక

గాంధారి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగడి బజారులో దత్తాత్రేయ మందిరం ఎదుట ఉట్టి ఏర్పాటు చేశారు. ఉట్టి కొట్టేందుకు వివిధ గ్రామాల యువకులు పోటీ పడ్డారు. తిప్పారం తండా గ్రామానికి చెందిన యువకులు ఉట్టిని కొట్టారు. ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: ఎం. శ్రీనివాస్ : 9704490298
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899